విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 21, నవంబర్ 2023

ఇక బాబుకి రెగ్యులర్ బెయిల్

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : చంద్రబాబుపై పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులో ప్రభుత్వం తరపున లాయర్లు ఎటువంటి ఆధారాలు చూపునందున సోమవారం హైకోర్టు ఎలాంటి కండిషన్లు లేకుండా రెగ్యులర్ బెయిల్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారెడ్డి కోవెలకుంట్లలో తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకు లు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని బాణసంచాలు కాలుస్తూ జైతెలుగుదేశం అంటూ నినాదాలు ఇస్తూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎప్పుడైనా న్యాయం గెలుస్తుందని పురాణాల్లో కథలు కథలు చెప్పుకునే విధంగానే చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులో రెగ్యులర్ బెయిల్ హైకోర్టు మంజూరు విషయంలో అది స్పష్టమైందన్నారు.

ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు విజయవంతం

విశాలాంధ్ర - నంద్యాల: ఇటీవల నంద్యాల పట్టణంలో ఈనెల17, 18, 19 తేదీల్లో హారున్ ఫంక్షన్ హాల్లో ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలు విజయవంత మైనట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగ నాయుడు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం రంగనాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు.జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, మోటా రాముడు, సీపీఐ పట్టణ కార్యదర్శి కె, ప్రసాద్, పట్టణసహాయ కార్యదర్శి సోమన్న, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారాయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ ఏపీమహిళా సమాఖ్య రాష్ట్ర15వ మహాసభలు 17న భారీ ర్యాలీ బహిరంగ సభ, 18,19 తేదీల్లో పట్టణంలోని హారున్ ఫంక్షన్ హాల్‌లో ప్రతినిధులసభ నిర్వహించినట్లు తెలిపారు. ఈమహాసభల్లో భవిష్యత్తులో పాలక ప్రభుత్వాలు మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటలతో పాటు మద్యపాన నిషేధం అమలు, వంటగ్యాస్ సిలిండర్ రూ.500లకు,నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గింపు లాంటి అనేక తీర్మానాలు అమలు చేసేందుకు పోరాటాల ద్వారా ముందుకు పోవాలని తీర్మానించడం జరిగిందన్నారు.ఏపీ మహిళా సమాఖ్య మహాసభలు విజయవంతం చేసిన ఆయా సంఘాల ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, నగరవాసులు, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులకు కార్యకర్తలకు, మీడియా మిత్రులకు అందరికీ పేరుపేరున రంగనాయుడు ధన్యవాదాలు తెలిపారు.

అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిశీలించాలి

విశాలాంధ్ర- నంద్యాల రూరల్ : జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను పరిశీలించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, తిరుపాలమ్మ,, డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలపై ఏఐటీయూసీ సీఐటీయూల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులుమాట్లాడుతూ కేంద్రమంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు అంగన్వాడి కేంద్రాలను మోసం చేస్తు న్నారని వారు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు అయినప్పటి నుంచి ఎటువంటి సంబంధిత సమాచారం లేకుండ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వము పూర్తిగా ప్రభుత్వానికి నివేదికలు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని వారు తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అంగన్వాడి వర్కర్స్ ముఖ్యుల సమావేశము ఏపిమహిళా మండలి సమాఖ్య మున్ని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలను వెంటనే పరిశీలించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో నంద్యాల పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, గిరిజన సమాఖ్య కార్యదర్శి మోటరాముడు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ జయప్రదం చేయండి- ఏఐటీయూసీ

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : ఈనెల 27 28 న విజయవాడలో జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఏఐటియుసి నంద్యాల జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివ,బాలకృష్ణ పిలుపు నిచ్చారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27 28వ తేదీల్లో కేంద్ర కార్మిక రైతుసంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా ను జయప్రదం చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కార్మికులకు 26 వేల రూపాయల కనీసం ఏర్పాటు చేయాలని కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు ఇవ్వాలని అలాగే రైతు బీమా పథకం వర్తింప జేయాలని రైళ్లలో ఇంతకు మునుపటిలాగా జనరల్‌లో ఏర్పాటు చేయాలని తదితర అంశాల గురించి కేంద్ర ప్రభుత్వంపై జరిగే 36 గంటల దీక్షను జయప్రదం చేయదానికి కార్మికులు కర్షకులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని పిలువు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్ తిరుపాల్ ను సస్పెండ్ చేయాలి- ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల జిల్లా నందికొట్కూరు పరిధిలో ఉన్న కొణిదెల ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్న వార్డెన్ తిరుపాల్ కర్నూల్ నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ స్థానికంగా హాస్టల్ విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ స్థానిక ఎఎస్ డబ్లుఓ సుబ్బారెడ్డి ఎందుకు ఆ హాస్టల్ ను విజిట్ చేయడం లేదని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు నిలదీశారు. అతనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, హాస్టల్లో ఉన్న విద్యార్థుల కన్నా ఎక్కువ మంది విద్యార్థుల పేర్లను ఆన్లైన్లో ఎక్కించి తప్పుడు బయోమెట్రిక్ వేస్తూ విద్యార్థులకు వచ్చే మెస్సు, కాస్మోటిక్ బిల్లులను స్వాహా చేస్తున్న వార్డెన్ తిరుపాల్ పైన సోషల్ వెల్ఫేర్ జిల్లా స్థాయి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు. వీటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పందన కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్యకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, జిల్లా సహాయ కార్యదర్శి , నంద్యాల పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్ లు వినతి పత్రం అందజేశారు.

శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

కార్తీకదీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్న భక్తులు

లక్ష దీపోత్సవాల మధ్య కాంతులీనుతున్న ఆలయ పుష్కరిణి ప్రాంగణం

దేవనకొండలో..

గంగాస్నానాలకు తరలివస్తున్న భక్తులు

దేవనకొండలో..

విశాలాంధ్ర -శ్రీశైలం: ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీకమాస మొదటి సోమవారం పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు దేశనలుమూలల నుండి శ్రీశైలం చేరుకున్నారు. పవిత్ర పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించు కునేందుకు వేకువ జాము నుండి క్యూలైన్‌లో వేచి ఉన్నారు.భక్తుల రద్దీకి అనుగుణంగా పాలు, అల్పాహారం పంపిణీ చేపట్టారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి సిబ్బంది ప్రత్యేక విధులు కేటాయించి క్యూలైన్లను నడిపించారు. భక్తుల సౌకర్యార్థం సోమవారం సామూహిక గర్భాలయ అభిషేకాలు నిలిపివేసి అందరికీ అలంకార దర్శనాన్ని కల్పించారు. సుమారు 60 వేల మందిపైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అధికారుల అంచనా.

దశహారతుల దర్శనం సర్వపాపహరణం

కార్తీక మాస మొదటి సోమవారాన్ని పురస్కరించు కొని పుష్కరణ వద్ద లక్ష దీపోత్సవం పుష్కరిణి హారతి, ఓంకార హారతి, త్రిశూల హారతి, సింహ హారతి, సూర్య హారతి, చంద్ర హారతి, కుంభహారతి, నక్షత్రహారతి,కర్పూర హారతిలు నిర్వహించారు. ఆయా హారతి కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం పుష్కరణి హారతి కార్యక్రమాలను దేవస్థానం వారు మిక్కిలి విశేషంగా నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పుష్కరిణి వద్ద హాజరైన భక్తజన సందోహం..

నంద్యాలలో..

శ్రీశైలం కోటిదీపోత్సవ కాంతులీనుతూ..

సత్వరమే పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర -డోన్ రూరల్: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సత్వరమే పనులు పూర్తి చేయాలని ఆర్డీవో వెంకటరెడ్డి డోన్ బేతంచర్ల, ప్యాపిలి తహసీల్దార్లను జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. స్థానిక వెంకటాచలం ఫంక్షన్ హాల్ నందు జరిగిన బిఎల్ఓ ల సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఓట్లను పరిశీలించడం 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయడం, వివిధ ప్రాంతాలలో ఇల్లు మారిన వారిని గుర్తించడం, చనిపోయిన వారి ఓట్ల ను తొలగించడం వంటి విషయాలపై బి ఎల్ ఓ లు శ్రద్ధ వహించాలని అన్నారు.కొంతమంది బిఎల్ఓలు స్థానికంగా లేకపోవడం వలన పలు ఇబ్బందులు తమ దృష్టికి వచ్చాయని అటువంటి వారిని ఉపేక్షించమని కొంతమంది బిఎల్ ఓలు తమ పనితీరును మార్చుకోవాలని లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల తహసీల్దార్లు విద్యాసాగర్, నరేంద్రనాథ్ రెడ్డి,చంద్రశేఖర్ వర్మ, బిఎల్ఓలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వికలాంగుల సేవా సంస్థకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: జీవన జ్యోతి వికలాంగుల సేవాసంస్థ సభ్యులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి వారి యొక్క సమస్యలు విన్నవించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే స్పందించి వీలైనంత త్వరలో మీసమస్యలు పరిష్కరిస్తామని, సేవా సంస్థ సభ్యులకు తన సొంతనిధుల నుండి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. జీవన జ్యోతి వికలాంగుల సంస్థ సభ్యులు ఎమ్మెల్యే మా సేవా సంస్థకు ఆర్థిక సాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, జీవనజ్యోతి వికలాంగుల సేవ సంస్థ సభ్యులు వేణుగోపాల్, జిలాని, రషీద్, ప్రభాకర్, చెన్నయ్య, సభ్యులు పాల్గొన్నారు.

కార్యాలయ భవనం కేటాయించాలి

విశాలాంధ్ర -నందికొట్కూరు: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన ఎమ్మార్సీ భవనాన్ని ఎంఈఓ కార్యాలయానికి కేటాయించాలని సీపీఐ జిల్లా నాయకులు రఘురాంమూర్తి , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాసులు సంబంధిత అధికారులనుకోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్ బాబుకు ఎంపీడీవో శోభారాణికి తాలూకా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నిర్మించిన ఎమ్మార్సీ భవనాన్ని కొందరు స్వార్థ ప్రభుత్వ అధికారులు ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయానికి కేటాయించి కర్నూల్ రోడ్డు ఉన్న బైరెడ్డి నగర్ నందు ఉన్న సొంతభవనాన్ని మరిచారన్నారు. ఎంఈఓ కార్యాలయానికి సొంత భవనం లేక సంత గేట్ స్కూల్ నందు ఒక గదిలో కార్యాలయం ఉండటం వల్ల అక్కడ ఉర్దూ మీడియం స్కూల్ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి హైస్కూల్ గా కావడంతో తరగది గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. తక్షణమే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నూతనంగా నిర్మించిన ఎమ్మార్సీ భవనాన్ని ఎంఈఓ కార్యాలయంనకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది, వినోదు, వెంకటేష్ మహిళా సమైక్య నాయకురాలు రజితమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యంపై నిర్లక్ష్యం వహించిన పాఠశాల సీజ్ చేయాలి

విశాలాంధ్ర- పాములపాడు, జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి విష్ణువర్ధన్ అదృశ్యంపై నిర్లక్ష్యం వహించిన పాఠశాల యాజమన్యం పై తక్షణమే క్రిమినల్ కేస్ నమోదు చేసి తక్షణమే పాఠశాలను సీజ్ చేయాలని, అదేవిధంగా విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని సీపీఐ జిల్లా నాయకులు ఏం.రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం జూపాడు బంగ్లాలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పాములపాడు మండలంలోని వివేకానంద పాఠశాల యాజమాన్యం విద్యార్థి అదృశ్యమైన తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారని పట్ట పగలు విద్యార్థి అదృశ్యం అవుతున్న పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అయిన విషయం అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంరక్షణ గురించి పట్టించుకోకుండా సిబ్బంది ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. పాఠశాల యజమాన్యానికి విద్యార్థులు చదువుల కంటే, భద్రత కంటే వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యమా అని విమర్శించారు.పాఠశాలలో కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్య ధోరణి బయటపడుతుందన్నారు. విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేసుకుంటూ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం చాలా దారుణమని వ్యక్తిగత స్వలాభంకోసం, అక్రమ ప్రచారాల కోసం విద్యార్థుల ఫీజులను వాడుకుంటున్నారని వారు విమర్శించారు.విద్యార్థి అదృశ్యాన్ని ప్రశ్నించిన విద్యార్థి సంఘ నాయకులు, తల్లితండ్రులను అక్రమంగా అరెస్టు చేయడం బెదిరించడం తగదన్నారు. అదే స్థానంలో యాజమాన్యం పిల్లలుంటే ఈ విధంగా స్పందిస్తారని వారు ప్రశ్నించారు.తక్షణమే విద్యార్థి ఆచూకీ విషయంలో నిర్లక్ష్య ధోరణి తగదని ఈ విషయంపై విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

విశాలాంధ్ర-అవుకు : రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం అవుకులో బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీసీ జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. అవుకు చేరుకున్న ఆయనకు తెలుగుదేశం నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో టీడీపీ- జన సేన పార్టీలు కలిసి సైకో పాలనకు అంతం పలికి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆరు భవిష్యత్తు గ్యారెంటీ పథకాల ద్వారా ఒక కుటుంబానికి 1.22లక్షలు అందుతాయని, ప్రతి కుటుంబాన్ని సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో కరువువచ్చి రైతులు విలవిలాడుతుంటే వాళ్లను కలిసి సాయం అందించకుండా ఎవరిని ఉద్ధరిద్దామని బస్సు యాత్రలు చేపట్టారని ఘాటుగా విమర్శనాస్త్రాలు సంధించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత పథకం ద్వారా రాష్ట్రంలో ప్రతి రైతుకు ఏడాది రూ.20 వేల ఆర్థిక సాయం అందించాలని పార్టీ నిర్ణయించిందని బీసీ పేర్కొన్నారు.2024 సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతోగెలిపించాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు ఐవి పకీరరెడ్డి, వెంకట రమణనాయక్, బాలమదిలేటి, దంతెల వెంకట రమణ, రామాపురం పుల్లారెడ్డి, అరుణ్ నాయక్, వెంకటరాముడు నాయక్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంపింగ్ స్టేషన్ పనులు పూర్తి చేయాలి

పాణ్యం-విశాలాంధ్ర : రెండు నియోజకవర్గాల పరిధిలోని బేతంచర్ల, డోన్ ప్యాపిలి (కందికాయపల్లె, తమ్మరాజుపల్లె)తో సహా 138 గ్రామాల ప్రజలకు తాగునీటి సౌకర్యార్థం రూ.297 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ వద్ద పంపింగ్ స్టేషన్, బేతంచెర్లలో వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ సందర్శన సంక్రాంతి పండగ కల్లా బేతంచెర్లకు స్వచ్ఛమైన తాగునీరివ్వడమే లక్ష్యంగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనుల పూర్తికి కృషి చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన వెల్లడించారు. క్రిస్మస్ నాటికల్లా పాణ్యంలోని ఇక్కడ నుంచి బేతంచెర్లలోని బుగ్గానిపల్లె తాండలో నిర్మిస్తోన్న నీటి శుద్ధి కేంద్రానికి నీరు తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. ఫిబ్రవరి నెలాఖరు కల్లా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి, డోన్,బేతంచెర్ల మండలాలన్నింటికీ తాగునీరిస్తామన్నారు. సోమవారం బేతంచెర్లలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రితో 'మేఘా' నిర్మాణ సంస్థ ఎండీ పీ.వి కృష్ణారెడ్డి కీలకంగా సమావేశమయ్యారు.గోరుకల్లు రిజర్వాయర్, బుగ్గానిపల్లె తాండలోని వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్‌లను సందర్శించిన అనంతరం మంత్రి బుగ్గన బేతంచెర్లలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పంపింగ్ స్టేషన్ పనులు నాణ్యతగా చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పైపులు, మ్యాన్ పవర్ కొరతపై దృష్టి సారించి మరింత వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున అన్ని రకాల అనుమతులు సహా సవరించిన అంచనా మొత్తానికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ప్రాజెక్టును త్వరిగతిన పూర్తి చేయడం కోసం మరో 600 మందిని వారం లోగా ప్రాజెక్టు మేనేజర్లు, ఇన్‌ఛార్జ్‌లు, కో -ఆర్డినేటర్లు, కార్మికులను నియమిస్తామని మేఘా ఎండీ కృష్ణారెడ్డి మంత్రి బుగ్గనకు వివరించారు. 6 క్లస్టర్లను పూర్తి చేసేందుకు 20 బృందాలను నియమించుకుని రెండు షిఫ్టులుగా పని చేసేలా చర్యలు చేపడతామన్నారు. మూడవ క్లస్టర్ పనులు పూర్తి చేసేందుకు సాంకేతికంగా ఎక్కువ సమయం తీసుకునే అవకాశమున్న నేపథ్యంలో సమాంతరంగా మిగతా పనులపై దృష్టిసారిస్తామన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 పంప్‌హౌస్‌లు, రైల్వే క్రాసింగ్‌లు, ఇటుక, విద్యుత్ పనులకు కావాల్సిన సమగ్ర వనరులు వారంలోగా అందుబాటులోకి తీసుకువస్తామని మేఘా బృందానికి ఆ సంస్థ ఎండీ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వారి వెంట జిల్లా కలెక్టర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, మేఘా నిర్మాణ సంస్థ ఎండీ పీ.వీ కృష్ణారెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్

విశాలాంధ్ర- బనగానపల్లె: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ స్వర్ణలతాదేవి తెలిపారు. 2021-22, 2022-23 విద్యా సంవత్సరాలకు చెందిన అధ్యాపకుల రికార్డులను కళాశాల కమిషనరేట్ ప్రతినిధులుగా వచ్చిన డోన్ ప్రభుత్వ కళాశాల నుండి డాక్టర్ ఎస్ స్వరూపరాణి, కోవెలకుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈవి భాస్కర్ రెడ్డి క్షుణ్ణంగా తనిఖీ చేశారన్నారు. రెండేళ్లలో అధ్యాపకులు నిర్వహించిన తరగతులు, బోధించిన అంశాలు, సబ్జెక్టుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం పాటించిన మెళకువలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐక్యు ఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ బడే సాహెబ్ వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ కుమారి,అధ్యాపకులు బాబునాథ్, డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, డా.వసుంధర, డా.సుధాకర్ రెడ్డి, డా. మహమ్మద్ గౌస్, ఉమామహేశ్వర్ రెడ్డి, డా.రామకృష్ణ, నీతమ్మ, రవికుమార్, నాగరాజు రెడ్డి, కౌసల్య,రామన్న, వరలక్ష్మి, వహీదా,నాగ తిమ్మయ్య పాల్గొన్నారు.

గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ రమేష్‌బాబు సూచించారు. సోమవారం 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి సిఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను తరచూ గ్రంథాలయానికి వెళ్లి అక్కడ పుస్తకాలను చదివి పోటీ పరీక్షలు రాసి పోలీస్‌శాఖలో ఉద్యోగం సాధించానన్నారు.కృషి, పట్టుదల ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. గ్రంథాలయాల్లో అన్ని పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు ఉంటాయని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమం గ్రంథాలయాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో జరిగింది.

వైసీపీని వీడి టీడీపీలోకి వలసలు



విశాలాంధ్ర- బనగానపల్లె : నియోజకవర్గ కేంద్రమైన బన గానపల్లెకు చెందిన 10 కు టుంబాలు వైసీపీ పార్టీని వీడి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.ఈ సం దర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.పరుశురాం, రమేష్, రాధాకృష్ణ తో పాటు 10 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

తోళ్లమడుగు సర్పంచ్ రాజీనామా

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలోని తోళ్లమడుగు గ్రామ సర్పంచ్ మొలక రాజారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ప్రసాద్‌రెడ్డికి రాజీనామా పత్రాన్ని మొలకరాజారెడ్డి సోమవారం అందించారు. అనారోగ్య కారణాల రీత్యా విధులను సక్రమంగా నిర్వహించ లేకపోతున్నానని సర్పంచ్ బాధ్యతల నుండి సెలవు మంజూరు చేయాలని రాజీనామా పత్రంలో కోరారు. 2సం రాల 9నెలలు సర్పంచ్‌గా విధులు నిర్వహించి తోళ్లమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని తోళ్ళమడుగు, ఉమ్మాయిపల్లి గ్రామాల అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కృషి చేశానని తెలిపారు. సర్పంచ్ పదవి బాధ్యతలు, ఆర్థిక లావాదేవీల నిర్వహణ తదితర వాటినన్నిటిని వేరొకరికి అప్పగించాలని ఆయన కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో